## సైబర్ నేరాలపై అవగాహన అవసరం



**మంత్రాలయం , జూలై 21,మనం న్యూస్ ;-** విద్యార్థులు సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని శక్తి టీం ఏఎస్ఐ నటరాజన్ తెలిపారు మంగళవారం మంత్రాలయంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మంత్రాలయం నందు శక్తి టీం ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ సమక్షంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈవ్ టీచింగ్, ప్రేమ పేరుతో మోసాలు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ నేరాలు మొదలైన విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి టీం బృందం ఏఎస్ఐ నటరాజ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా మంచి ప్రవర్తన కలిగి, బాగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ , అధ్యాపకులు శ్రీనివాసులు, మల్లన్న, మద్దిలేటి, ప్రభాకర్ జీవానంద పాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తులపై స్పందించిన ఎంపీడీవో.. పి.కొత్తూరు, రామకొండ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన

సీఎం కార్యాలయం ఆదేశాల మేరకు సమస్యలపై విచారణ

కలుషిత నీటి నమూనాలు సేకరణ.. కోతుల బెడదపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామని హామీ






**తుగ్గలి, జూలై 21 ( ప్రభ మనం న్యూస్):** ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు తుగ్గలి మండలంలోని పి.కొత్తూరు, రామకొండ గ్రామాల్లో ఎంపీడీవో కె. విశ్వమోహన్ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ అభివృద్ధి అధికారులు రాజు నాయక్, ముంతాజ్ బేగం పాల్గొన్నారు. పి.కొత్తూరు గ్రామంలో బోరు నీరు కలుషితమవుతోందని గ్రామస్తులు చేసిన ఫిర్యాదును అధికారులు పరిశీలించారు. నీటి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. పరీక్షల నివేదిక ఆధారంగా అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనంతరం రామకొండ గ్రామంలో కొండ కోతులు, నల్ల కోతుల బెడదపై గ్రామస్తులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. కోతుల కారణంగా రైతులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు కూడా నష్టం జరుగుతోందని గ్రామస్తులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె. విశ్వమోహన్ మాట్లాడుతూ, అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని, పంట నష్టపరిహారం అంశంపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అందిన ప్రతి విజ్ఞప్తిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సి.ఐ.డి.టిగా అదనపు భాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహసీల్దార్ గీత ప్రియదర్శిని

డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**పెద్దకడుబూరు జులై 21,ప్రభ మనం:** పెద్దకడుబూరు మండల తాహశీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న గీత ప్రియదర్శిని సిఎస్ డి.టిగా అదనపు భాధ్యతలు ప్రభుత్వం అప్పగించడం తో పెద్దకడబూరు మండల ఢీలర్ అషోయేషన్ అధ్యక్షులు దశరథరాముడు మరికొంత మంది ఢీలర్లు కలసి మంగళవారం అమెను పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దశరథరాముడు.మందకల్, కల్లుకుంట నాగప్ప,సోమన్న,నరసప్ప, ఈరన్న,బిసి. నరసప్ప,యోహాన్,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీఈఓల నిరసన



**తుగ్గలి, జూలై 21 ( ప్రభ మనం న్యూస్):** పత్తికొండ డివిజన్‌కు చెందిన మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (ఎంపీఈఓలు) తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఈ నిరసనకు ఏపీఎన్జీఓల సంఘం, తాలూకా పెన్షనర్ల సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఈఓలు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతి ఏడాది రావాల్సిన సర్వీస్ రెన్యూవల్ ఉత్తర్వులు ఆలస్యంగా జారీ అవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు రెన్యూవల్ ఉత్తర్వులు రాకపోవడంతో పాటు గత ఐదు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ శాంక్షన్ పోస్టులను శాంక్షన్ పోస్టులుగా మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, హెల్త్ కార్డులు, గ్రాట్యుటీ లేదా ఎక్స్‌గ్రేషియా సదుపాయం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని, ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసనకు జిల్లా ఏపీఎన్జీఓల ఉపాధ్యక్షులు నాగేంద్ర, ఏపీఎన్జీఓల అధ్యక్షులు సాయిబాబా, తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు టి.ఎన్. హుస్సేన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈఓల నాయకులు బి. నాగరాజు, అజారుద్దీన్, వినయ్, ప్రియాంక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ పెండేకల్ హాస్టల్ విద్యార్థులకు దుస్తులు, బూట్ల పంపిణీ

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**తుగ్గలి, జూలై 21 ( ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మండలంలోని ఆర్ఎస్ పెండేకల్ ప్రభుత్వ బాలుర సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరానికి పంపించిన నైట్ టీ-షర్ట్స్, ప్యాంట్లు, బూట్లు, సాక్సులను మంగళవారం పంపిణీ చేశారు. హాస్టల్ సంక్షేమ అధికారి పి. సుంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మసాలా శ్రీను ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మసాలా శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించేందుకు ప్రభుత్వం దుస్తులు, బూట్లు, సాక్సులు, వసతి,



భోజనం వంటి సౌకర్యాలను అందిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. హాస్టల్ సంక్షేమ అధికారి పి. సుంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం పంపించిన ప్రతి వస్తువును పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి మెరుగైన వసతి, పరిశుభ్రమైన హాస్టల్ వాతావరణం, నాణ్యమైన భోజనం, విద్యాభ్యాసానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. హాస్టల్‌ను సొంత ఇంటిలా భావించి పరిశుభ్రతను పాటించడంతో పాటు క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలపై విద్యా భారం కొంత మేర తగ్గుతుందని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన దుస్తులు, బూట్లు, సాక్సులు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# కల్వర్టు ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

ముగ్గురికి గాయాలు









**మంత్రాలయం , జూలై , 21,మనం న్యూస్ ;** కారు అదుపు తప్పి కల్వర్టు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందగా , ముగ్గురికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన మంత్రాలయం గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక లోని మంగళూరు పట్టణానికి చెందిన సుదేష్ కుమార్ , ప్రదీప్ ఆల్వా రవిచంద్ర శెట్టి , పురుషోత్తమ బండారి అనే నలుగురు స్నేహితులు దైవ దర్శనం కోసం ఆదివారం మంగళూరు నుంచి బయలుదేరారు. ముందుగా తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శించుకొని , శ్రీకాళహస్తి , పద్మావతి అమ్మవారి ని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ నుంచి రాఘవేంద్రస్వామి దర్శనార్థం బయలుదేరారు. మంత్రాలయం శివారులో మంగళవారం తెల్లవారుజామున కారు డ్రైవర్ ప్రదీప్ ఆల్వా అతివేగంగా , నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడిపి కల్వర్టు ను ఢీకొట్టింది. దీంతో కారు లో ఉన్న రవిచంద్ర శెట్టి (61) మృతిచెందారు. మరో సుదేష్ , పురుషోత్తమ , ప్రదీప్ ఆల్వా ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలించారు. గాయాలైన వారిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు . మెరుగైన చికిత్స కోసం కర్నూలు లోని అమీలీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ స్థలములో మరుగుదొడ్లను నిర్మించండి

## గ్రామ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం




**పెద్దకడబూరు జులై 21,ప్రభ మనం:** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో సర్వే నెంబర్ 378 లో గల స్థలము లో గత 100 సంవత్సరాలకు పైగా ఆ చుట్టు పక్కన కాలనీ మహిళలు,మరియు గ్రామస్థులు మరుగుదొడ్లకు వినియోగించుకుంటున్నారని మంగళవారం ఉన్న పళంగా ఆ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఈ స్థలం తమదని ఖాళీ చేయించడం తో మహిళలు ఒక్కసారిగా ఆవేదనకు గురై నిరసనకు దిగారు.స్థలాన్ని ఆక్రమించుకోవడానికి వచ్చిన వ్యక్తులతో వాగ్వాదానికి దిగారు.ఈ స్థలం లో ప్రభుత్వ భూమి కూడ ఉందని,ఆ స్థలన్నే మేము మరుగుదొడ్లు కువినియోగించుకుంటున్నామని స్థలాన్ని శుభ్రం చేయడానికి వచ్చిన జేసీబీ ను అడ్డుకున్నారు.ఈ విషయం లో పంచాయతీ అధికారులు మండల తాసిల్దార్ వలి భాషా సార్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని మరుగుదొడ్లు లేని వారికి ఇంటి మరుగుదొడ్లు ను ప్రభుత్వం కల్పించాలని కనీసం ఇంటి స్థలం కూడ లేని వారికి పంచాయతీ తరపున పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని,ఈ విషయంపై మహిళలకు పూర్తి మద్దతు సిపిఐ పార్టీగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ అన్నారు. మహిళలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున మహిళలతో తహశీల్దార్ కార్యాలయ ముట్టడికి దిగుతామని హెచ్చరించారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వం చేయూత

మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ




**మంత్రాలయం , జూలై 21,మనం న్యూస్ ;-** అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని చాలా సొసైటీ చైర్మన్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో తెదేపా కార్యాలయంలో నియోజకవర్గంలో 215 కేంద్రాలకు ఉచితంగా ఇండక్షన్ స్టవ్‌లు, స్టీల్ వంట పాత్రల ను అంగన్వాడీ కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా అభివృద్ధి ం శిశు సంక్షేమ శాఖ (ఔజణ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న ఎలక్ట్రిక్ (ఇండక్షన్) స్టవ్‌లు మరియు వాటికి అనుకూలమైన స్టీల్ వంట పాత్రలను పంపిణీ చేయడంతో చిన్నారులకు అందించే పౌష్టికాహారం మరింత సురక్షితంగా,పరిశుభ్రంగా, ఆధునిక అందేలా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి మరో గొప్ప అడుగు అన్నారు. క అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి మరియు చిన్నారుల సంక్షేమం కోసం మరో కీలక ముందడుగు పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, మరియు అంగన్వాడీ టీచర్లు ఆయా వర్కర్లు పాల్గొన్నారు.

## తుగ్గలి మాజీ జడ్పిటిసి సభ్యురాలు కే. వరలక్ష్మి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

తుగ్గలి నాగేంద్ర యువసైన్యం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**తుగ్గలి, జూలై 21 ( ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మాజీ జడ్పిటిసి సభ్యురాలు కే. వరలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని తుగ్గలి నాగేంద్ర యువసైన్యం, తుగ్గలి నాగేంద్ర కుమారుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో పత్తికొండ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలను సాదాసీదాగా, సేవా దృక్పథంతో నిర్వహించారు. ఈ సందర్భంగా యువసైన్యం సభ్యులు వృద్ధులతో కలిసి కొంతసేపు గడిపి, వారికి భోజనం వడ్డించి, వారి ఆశీర్వాదాలు పొందారు. సమాజ సేవే గొప్ప సేవ అనే సందేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయి చౌదరి కుమారుడు మనోజ్, ఆకుల చంద్ర, ఎల్లప్ప, మనకింద నాగరాజు, చిలకల శేఖర్, మద్దిలేటి, లక్ష్మీనారాయణ, రాజు, రమేష్, ముక్కేల అరుణ్ కుమార్, హరి తదితరులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

